
# కల్వరి ప్రేమధార

(ఆధ్యాత్మిక త్రైమాసిక పత్రిక)



సజీవుడైన వానిని మృతులలో ఎందుకు వెదుకుచున్నారు
ఆయన ఇక్కడ లేడు; తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు

మత్తయి 28:6



ఎడిటర్:
డా: యన్. జయపాల్

ఏప్రిల్- మే -జూన్
విడి ప్రతి వెల రూ : 50/-

ఒక నిమిషం ఆగండి!

## కల్వరి ప్రేమధార చదువరులకు విజ్ఞప్తి

★ కల్వరి ప్రేమధార పత్రికను మీరు కొనసాగించగోరితే, భారభరితమైన ఈ పరిచర్యకు M.O. లేక GPAY/PhonePe- 9100100888 పంపగలరు!

★ మీ దగ్గర నుండి ఎటువంటి సమాచారం రానియెడల పత్రిక మీకు అవసరం లేదని గుర్తించి నిలిపివేయబడవలసి వచ్చునని తెలియజేయుటకు విచారించుచున్నాము.

★ కల్వరి ప్రేమధార పత్రిక వార్షిక చందా చెల్లించారా? లేనియెడల దయచేసి మీ వార్షిక చందాను, బకాయిలను ఈరోజే M.O. చేసి లేక ఆన్లైన్ లో పంపి, పత్రికాభివృద్ధికి తోడ్పడండి. వివరములకు 8939393939 నెంబర్ కు ఫోన్ లేక Whatsapp చేయగలరు. పత్రిక అడ్రస్ స్లిప్ మీద ఉన్న సీరియల్ నెంబర్ ను quote చేయండి.

★ కల్వరి ప్రేమధారకు మీరు రుసుము పంపినప్పుడు ఆ వివరములను whatsapp చెయ్యండి లేక 8939393939కు (10am -10pm) ఫోన్ చేసి తెలియజేయండి.

★ ఈ పత్రిక ఉచితముగా పొందుచున్న మీరు దయచేసి రూ.250/- వార్షిక విరాళము పంపి పత్రికాభివృద్ధికి సహకరించగలరు.

★M.Oలు పంపుటకు చిరునామా:

Dr. N. Jayapaul - Calvary Church Chennai,
29 New Colony Road, Velachery, Chennai-600042.

GPay PhonePe 9100100888





# కల్వరి ప్రేమధార

ఎడిటర్ : యన్ .జయపాల్
కల్వరి -41

ఆధ్యాత్మిక త్రైమాసిక పత్రిక

ఏప్రిల్ -మే- జూన్ 2025
ధార -2

ఈ పత్రిక ఉచితం కాదు
కనీస వార్షిక విరాళము రూ . 250/-

Vol-XXVII ISS-I
APR-MAY-JUN 2025 R.N.I. No.69868/98


## ముఖాముఖి

ప్రభువు నందు ప్రియులైన కల్వరి ప్రేమధార పాఠకులకు,కల్వరి దర్శనం టి. వి ప్రోగ్రామ్స్ ప్రేక్షకులకు మరియు సోషల్ మీడియా వీక్షకులకు శుభమని చెప్పి వ్రాయుట !

హల్లెలూయా! మనము ఆరాధించే దేవుడు సజీవుడు.క్రీస్తు మన కొరకు మరణించి సమాధి చేయబడెను;అయితే మరణము ఆయనను బందించుట అసాధ్యము గనుక మరణమును జయించి మూడోవ దినమున మృత్యుంజయుడై లేచెను. ఈ సత్య సారమే మన విశ్వాసం.

క్రీస్తు లేపబడని యెడల మేము చేయు ప్రకటన వ్యర్థమే; మన విశ్వాసము వ్యర్థము మనమింకను పాపములోనే ఉన్నాము(I కొరింథీయులకు 15:14-18) అయితే జీవిత కాలమంతా మరణ భయము తో ఉన్న మనలను విడిపించుటకు మరణము యొక్క బలము గలవానిని అనగా అపవాదిని మరణం ద్వారా జయించెను. మరణము యొక్కయు పాతాళము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనములో ఉన్నవి అన్న యేసు క్రీస్తు ద్వారా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము!

నేనే పునరుత్థానమును జీవమును నాయందు విశ్వాస ముంచువాడు చనిపోడు, చనిపోయినను తిరిగి లేచును అన్న ప్రభువు ద్వారా మనము మరణము లో నుండి జీవములోనికి దాటిపోవుచున్నాము; ఇదే ప్రభువు యొక్క మరణ పునరుత్థాన సిలువ సందేశం!

అయితే అనేకులు గుడ్ ఫ్రైడే ,ఈస్టర్ లను ఆచారంగా ఆచరిస్తూ అసలు సత్యాన్ని గ్రహించలేని వారిగానే ఉన్నారు.అందువలనే ఈ నాడు క్రైస్తవ్యం నవ్వులు పాలగుచున్నది,దేవుని నామమునకు సిగ్గు కలుగుచున్నది!ఈయన నిజముగా దేవుని కుమారుడని ఒప్పుకొన్న రోమన్ శతాధిపతి వలె;మా మట్టుకు మేము విని మా మట్టుకు మేము విని ఈయన నిజముగా లోక రక్షకుడని ఎరిగియున్న సమరయ జనమువలె,నేడు క్రీస్తును ఎరుగని వారు ఆయనను ధూషించువారు చెప్పదురు గాక!

ప్రపంచమంతట కడవరి ఉజ్జీవముగా పరిశుద్ధాత్మ కార్యములు జరుగును గాక ప్రార్థిద్దాం ,ప్రభు సాక్షులుగా జీవిద్దాం ! -ఎడిటర్

ఈ సంచికలో....


* క్రీస్తు మృతులలో నుండి లేపబడెను
* జెకర్యా గ్రంథము
* అర్థాలు తెలుసుకొందాం
* కల్వరి కొండపై క్రీస్తు
* హోసన్నా జయము
* నీ త్యాగము నా త్యాగము త్యాగమేనా
* అయ్యో నేనే యేసును సిలువ వేసితిని
* INRI అంటే
* ప్రభు జీవితములో ముఖ్య ఘట్టాలు
* ఏడు మాటల ప్రసంగములు
* పునరుత్థాన శక్తి కలిగియుందాము
* ఖాళీ సమాధి
* యేసు ప్రభు రానైయున్నాడు
* క్రీస్తు ప్రభువులో నెరవేర్పు
* సేవ సమాచారం

ఇంకా ఎన్నో మరెన్నో ----



OUR ADDRESS:
DR JAYAPAUL
(CALVARY CHURCH CHENNAI)
29,NEW COLONY ROAD
VELACHERY
CHENNAI-600042

Phone : 044-2243 4787
Cell : (0) 98847 07779,
(0) 89 39 39 39 39
E-mail : Enquiry@jayapaul.com
Website : www.jayapaul.org



సంపాదకీయం:

# క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడు

"క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడని ప్రకటింపబడుచుండగా మీలో కొందరు మృతుల పునరుత్థానము లేదని యెట్లు చెప్పుచున్నారు? మృతుల పునరుత్థానము లేనియెడల, క్రీస్తు కూడ లేపబడియుండలేదు. మరియు క్రీస్తు లేపబడియుండని యెడల మేము చేయు ప్రకటన వ్యర్థమే, మీ విశ్వాసమును వ్యర్థమే." (I కొరింథీ 15:12-14)

సువార్త సారము క్రీస్తు మన కొరకు మరణించుట మాత్రమే కాదు, ఆయన మృతులలో నుండి లేచియున్నాడు అని నమ్ముట! సిలువ మరణ పునరుత్థానములు ఎంత ముఖ్యమో, పునరుత్థానము తరువాత జరిగిన కార్యములు కూడా మరెంతో ముఖ్యము! ఆయన సిలువ శ్రమలను; మరణ పునరుత్థానములను; గుడ్ ఫ్రైడే, ఈస్టర్ లను ఎంతో ఘనంగా (కొందరు ఆచారరీతిగా) ఆచరించిన తరువాత క్రైస్తవ సంఘము గప్చిప్ అవటం ఎంతో విడ్డూరంగా ఉంది! అయితే పరిశుద్ధ గ్రంథంలో మనం చూచినప్పుడు, పునరుత్థానము తరువాతే శిష్యులు పరిశుద్ధాత్మతో నింపబడుట, ప్రభువు సువార్తను చాటించుట; మేడగదిలో ప్రారంభించిన ప్రార్థనే ఆది సంఘానికి జన్మమిచ్చుట చూస్తున్నాము! (అపో. కార్య. 2:1-47;4:23-37) యేసుక్రీస్తు పునరుత్థానుడైన తరువాత 40 దినములు శిష్యులకు అగపడుచు, దేవుని రాజ్య విషయములను గూర్చి బోధించుచు, అనేక ఋజువులను చూపి వారికి తన్ను తాను సజీవునిగా కనుపరచుకొనెను. వారిని వాగ్దానము కొరకు కనిపెట్టమని, పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తి నొందుదురని; మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను. భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని చెప్పెను. (అపో. కార్య. 1:1-8)

యేసుక్రీస్తు పునరుత్థానుడని నిరూపించుటకు ఈ సాక్ష్యములు చాలు! అంతేగాక యేసుక్రీస్తు సిలువలో మరణించాడా? లేదా? అన్నది రూఢిపరచడానికి సైనికుడు బల్లెముతో ఆయన ప్రక్కలో పొడిచి, రక్తము నీరు కారుట చూచి (యోహాను 19:34), ఆయన మరణించాడని రూఢి అయిన తరువాతనే ఆయనను సిలువ మీద నుండి దించి; అరిమతయియ యోసేపు తన కొరకు తొలిపించుకొనిన, సమాధిలో ఉంచెను. (మత్తయి 27:57-60) అంతేగాక మనుష్య కుమారుడు. పాపుల చేతికి అప్పగింపబడును; అనేక హింసలు పొంది, చంపబడి, మూడవ దినమున లేచును (మత్తయి 16:21; 26:45)



అని ప్రభువు ముందుగానే చెప్పినందున; శిష్యులు ఆయనను ఎత్తికొనిపోయి, మృతులలో నుండి లేచెనని చెప్పుదురేమోనని అనుమానపడ్డ ప్రధాన యాజకులు పిలాతు సహాయంతో సమాధి ద్వారమునకు దొర్లించిన రాతికి రోమా ముద్రను వేయుట ద్వారా, రోమా కావలి ఉంచుట ద్వారా సమాధిని భద్రము చేసిరి. (మత్తయి 27:62-66)

సాధారణంగా ఆ దినాలలో సమాధి ద్వారాన్ని మూయుటకు చాలా బరువైన, పెద్దదైన రాతిని దొర్లించేవారు (మార్కు 15:46) యేసు ప్రభువు సమాధిని మూసిన రాయి ఇంచుమించు ఒకటిన్నర లేక రెండు టన్నుల బరువు ఉంటుందని అంచనా! అంత బరువైన రాతిని ఒకరిద్దరు దొర్లించలేరు గనుక ఆ రాతిని ఎవరో దొర్లించి ఆయన శరీరమును తీసుకొని వెళ్లిరి అన్నది యథార్థము కాదు! అంతేగాక నలుగురు సైనికులతో కూడిన రోమా కావలి చాలా ఖచ్చితమైన, ఉన్నతమైన శ్రేణిలో ఉన్న కావలి! వారు అప్రమత్తంగా ఉండి, విధిని నెరవేర్చకపోతే మరణశిక్షకు కూడా పాత్రులగుదురు. గనుక అట్టి సైన్యాన్ని దాటి, ఎవరును క్రీస్తు శరీరాన్ని తీసుకొనిపోలేరు. మరియు గొప్ప అధికారముతో, శక్తితో ఉన్న రోమా సామ్రాజ్యపు ముద్రను విడగొట్టి తప్పించుకొనటం అంత సులభతరం కాదు! అలాంటి కార్యం చేసినవారిని రోమా చట్టం కఠినంగా శిక్షించును. కాబట్టి ఎవరును ఆ ముద్రను పగులగొట్టుటకు సాహసించరు.

> "లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి పొందెను,
> సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను".
> (I కొరింథీ 15:3,4)

గనుక ఆ రాయి దొర్లించబడుట, ఆ ముద్ర విరుగగొట్టబడుట, ఆ సైనికులు "భయముతో వణకునట్లు చేయుటకు కారణం పునరుత్థానపు శక్తే! ఆయన సజీవుడుగా లేచినప్పుడు సమస్తము ఆయనకు లోబడెను. యెరూషలేముకు దగ్గరగా ఉన్న ఆ సమాధి ఖాళీగా ఉందన్న సంగతిని విన్న యెరూషలేము వాసులు వెళ్ళి చూచి, దృఢపరచుకొనిరి. మరియు యేసుక్రీస్తు శరీరమును చుట్టిన నారబట్ట పడియుండుట, ఆయన తల రుమాలు వేరొక చోట చుట్టిపెట్టి ఉండుట యేసుప్రభువు పునరుత్థానుడని రూఢిపరచుచున్నది.(యోహాను20:1-7) ఎందుకంటే ఆయన శరీరాన్ని ఎవరైనా ఎత్తికొని పోతే ఆ నారబట్టతోనే ఎత్తికొని పోదురు గాని, ఆ కంగారులో నారబట్టను చుట్టిపెట్టి పోరు!

ఆయన అనేకసార్లు శిష్యులకు కనబడుట, తన్ను తాను కనబరచుకొనుట, ఇంచుమించు 40 దినములు ఋజువులతో తన్ను బయలుపరచుకొనుట, ఒకేసారి 500 మంది విశ్వాసులు చూస్తుండగా ఆకాశములోనికి ఆరోహణమగుట అబద్ధం కాదు! ఆయన ఆరోహణమైన తరువాత పునరుత్థానపు శక్తిని, పరిశుద్ధాత్మ అనుభవాన్ని పొందిన ఆ శిష్యులు క్రీస్తు కొరకు ప్రాణాల నర్పించు హతసాక్షులుగా మారుట, నేటి వరకు సువార్త ప్రకటించబడుచుండుట ఆయన పునరుత్థానము వలననే కలిగెను.

-యస్. జయపాల్

బైబిలు పఠనం :

# జెకర్యా గ్రంథము

| | | | |
|---|---|---|---|
| గ్రంథకర్త | : జెకర్యా | అధ్యాయములు | : 14 |
| కాలము | : క్రీపూ. 521-486 | వచనములు | : 211 |
| ముఖ్యాంశము | : మెస్సీయకై సిద్ధపాటు | ముఖ్య వచనములు | : 8:3; 9:9 |

**గ్రంథ విభజన**

1-6 అధ్యాయములు : జెకర్యాకు వచ్చిన ఎనిమిది దర్శనములు
7-8 అధ్యాయములు : జెకర్యా నాలుగు వర్తమానములు
9-11 అధ్యాయములు : మెస్సీయను ప్రజలు తిరస్కరించుట
12-14 అధ్యాయములు : మెస్సీయ రాజుగా పాలన చేయుట

బైబిలులో ఇంచుమించు 29 మంది జెకర్యాలు కలరు! అయితే ఈ జెకర్యా బబులోను చెరలో జన్మించెను. ఇతని తండ్రియైన బెరక్యా చనిపోగా, ఇతని తాతయైన ఇద్దో యొద్ద ఉండియుండవచ్చు! జెకర్యా యాజకుడును, ప్రవక్తయునై యున్నాడు. ఇద్దో అనగా 'నియమిత కాలములో' అనియు, బెరక్యా అనగా 'యెహోవా దీవించును' అనియు, జెకర్యా అనగా 'యెహోవా జ్ఞాపకము చేసుకొనును' అనియు అర్థములు కలవు! హగ్గయి వృద్ధుడు, జెకర్యా యౌవనస్థుడు!

జెకర్యా కవిశ్రేష్ఠుడు! ఇతని 14 అధ్యాయములు గొప్ప దర్శనములతో నిండి యున్నాయి! క్రీస్తు యొక్క రెండవ రాకడను మనోజ్ఞానముతో చిత్రించిన దీర్ఘదర్శి! ప్రభువు యొక్క దీనత్వమును, మానవత్వమును, దైవత్వమును, యాజకత్వమును గూర్చి జెకర్యా సజీవముగా చిత్రించెను. ప్రభువును దీనుడిగా, ప్రజల యొద్దకు వచ్చిన రాజుగా 9వ అధ్యాయములోను; కొట్టబడిన కాపరిగా 13వ అధ్యాయములోను చిత్రించెను.

అప్పటికి దేవాలయము తిరిగి కట్టబడుట ప్రారంభమై, పండ్రెండు సంవత్సరములైనా, సగం పని మాత్రమే అయ్యెను. నిరుత్సాహపడిన జనులను ప్రోత్సహించుటకు జెకర్యా నియమింపబడెను. రాబోవు దినములలో దేవాలయము యొక్క మహిమ ఎట్లుండునో, మెస్సీయ మహిమ ఎట్లు నింపబడునో, దేవుని ప్రజలకు కలుగబోవు గొప్ప భవిష్యత్తును గూర్చి ఆయా దర్శనములు చూసిన గొప్ప నిరీక్షణాపరుడు జెకర్యా! జెకర్యా, హగ్గయికి సహచరుడు!

యెషయా తరువాత క్రీస్తును అనేక కోణములలో చూచినది జెకర్యాయే! జెకర్యా ప్రభువును చిగురుగాను, సేవకుడుగాను (3:8); మంచి కాపరిగాను (9:16); కొట్టబడిన కాపరిగాను (13:7); వెండి నాణెములకు అమ్మబడినవాడుగాను (11:12); చేతులలో గాయములొందినవాడుగాను (12:10); ఒలీవల కొండ పైకి రాబోవు రాజుగాను (14:4) చూచెను. జెకర్యా గ్రంథమును పాత నిబంధనలోని ప్రకటన గ్రంథమని పిలువవచ్చును!

- ఎడిటర్

(ఈ రీతిగా బైబిలులోని 66 పుస్తకముల వివరణ గల 'బైబిలులోని 66 పుస్తకములలో క్రీస్తు' పుస్తకము కావాలంటే రూ. 130/- M.O. పంపి, పొందగలరు!)



బైబిలులోని పదాలకు :

# అర్థాలు తెలుసుకొందాం!

(గత సంచిక తరువాయి...)

1361. బెయెష్టెరాను = అష్టారై యొక్క ఆలయము (యెహో 21:27)
1362. బెయేర్ లహాయిరోయి = నన్ను చూచువాని జీవజలపు బావి (ఆది 16:14)
1363. బెయేర = బావి (I దిన 5:6; 7:37)
1364. బెయేరి = నా బావి, వ్యాఖ్యానకర్త (హోషేయ 1:1)
1365. బెయేర్షెబా = సాక్ష్యార్థమైన బావి, ప్రమాణపు బావి (ఆది 21:14)
1366. బెయేరేలీము = యోధుల బావి (యెషయా 15:8)
1367. బెయేరోతీయుడు = బావులు గలవాడు (II సమూ 4:2; I దిన 11:39)
1368. బెయేరోతు = బావులు (ద్వితీయో 10:6; యెహోషువ 9:17)
1369. బెయోను = ఓను నివాసము (సంఖ్యా 32:3)
1370. బెయోరు, బెయూరు = దహనము, దివిటీ (సంఖ్యా 22:5; ఆది 36:32)
1371. బెరక్యా = యెహోవా ఆశీర్వదించినవాడు (జెకర్యా 1:1,7)
1372. బెరయ = అవతలి ప్రదేశము (అపొ. కార్య. 17:10; 20:4)
1373. బెరా = శ్రేష్ఠము (ఆది 14:2)
1374. బెరాకా = ఆశీర్వాదము (I దిన 12:3; II దిన 20:26)
1375. బెరాయా = యెహోవా సృజించినవాడు (I దిన 8:21)
1376. బెరీతు = నిబంధన (న్యాయాధి 9:46)
1377. బెరీయా = కీడులో నున్నవాడు, కేకతో వచ్చినవాడు (ఆది 46:17)
1378. బెర్నీకే = దోపుడుసొమ్ము నెత్తికొనిపోయిన జయశాలిని (అపొ. కార్య. 25:13)
1379. బెరెదు = వడగండ్లు (I దిన 7:20)
1380. బెరోదక్బలదాను = ప్రభువు కాని హింస కారకుడు (II రాజులు 20:12)
1381. బెల = నాశనము, మ్రింగుట (ఆది 14:2; 46:21)
1382. బెల్షస్సరు = బేలు దేవత రాజును కాపాడును గాక (దాని 5:1; 7:1)
1383. బెలియాలు = పనికిమాలినవాడు (II కొరింథీ 6:15)
1384. బెల్తెషాజరు = రాజు ప్రాణ రక్షకుడవు, నాథుని నాయకుడు (దాని 1:7)
1385. బెసలేలు = దేవుని నీడలోనివాడు, దేవుని కాపుదల (నిర్గమ 31:2)
1386. బెసోద్యా = యెహోవాయందు నమ్మికనుంచువాడు (నెహెమ్యా 3:6)
1387. బెసోరు = ఆతురత (I సమూయేలు 30:9,10)
1388. బేకరు, బేకెరు = జ్యేష్ఠుడు, చిన్న ఒంటె (సంఖ్యా 26:35; ఆది 46:21)
1389. బేత్ దిబ్లాతయీము = రెండు అంజూరపు బిళ్లలు గల గృహము (యిర్మీయా 48:22)
1390. బేత్ హక్కెరెము = ద్రాక్షతోటల స్థలము (నెహెమ్యా 3:14; యిర్మీయా 6:1)

(సశేషం)

-డా.జయపాల్

# కల్వరి కొండపై క్రీస్తు

"వారు కపాలమనబడిన (కల్వరి) స్థలమునకు వచ్చినప్పుడు అక్కడ కుడివైపున ఒకనిని ఎడమవైపున ఒకనిని ఆ నేరస్థులను ఆయనతో కూడ సిలువ వేసిరి" (లూకా 23:33)

'కల్వరి'అనే ఈ కొండకి హెబ్రీ భాషలో 'గొల్గొతా'అని పేరు.లాటిన్ లో 'కల్వరి' తెలుగులో కపాలస్థలము (యోహాను 19:17), అనగా మానవుని 'పుఱ్ఱె వంటి' ఆకారము గల స్థలము. ఇది నరహంతకుల శల్యములతో నిండిన ప్రధాన శ్మశాన స్థలము. మొదటి ఆదాము యొక్క పాపమును జ్ఞాపకము చేయు పాపిష్టి జనము యొక్క మహా ప్రస్థానము. ఈ కొండ క్రింద మొదటి ఆదాము యొక్క సమాధి ఉన్నదని పండితుల అభిప్రాయము. కడపటి ఆదాము అయిన క్రీస్తు ప్రభువు యొక్క రక్తాభిషేకముచే మరణమును జయించిన స్థలము.

ఇది యెరూషలేము బయట ప్రాకారమునానుకొని పోవు ఉన్నత రహదారి ప్రక్కన గలదు. మరణశిక్ష పొందవలసినవారు బాహాటముగా, భయంకరముగా ఇచ్చట చంపబడుదురు. ఎందుకనగా, వ్యాపారము నిమిత్తము పోవు ప్రయాణికులు ఈ విధమైన చిత్రహింసలతో కూడిన ఘోర మరణమును కన్నులారా చూచి,భయకంపితులై వారి జీవితము లలో ఇటువంటి శిక్షకు కారణములైన దుష్ట కార్యములు చేయకుండెదరని ఈ రీతిగా శిక్షించేవారు.ఆలాగున సిలువపై వ్రేలాడువారు ఆకలికి, దాహమునకు, ఎండకు, చలికి పిచ్చెక్కి చనిపోయే వరకు వ్రేలాడవలసినదే!

కాని ప్రభువైన క్రీస్తు పాదములు ఈ కొండను తాకగానే దాని చరిత్ర మారినది. ఇది ప్రకృతిని మార్చిన కొండ. ఇది భూలోకమును పరలోకముతో సమాధాన పరచిన కొండ. తండ్రి, కుమారులకు సహవాసం కలిగించిన కొండ. మరణపు ముల్లును విరిచిన స్థలము. కఠిన మనస్కుడైన శతాధిపతి మనస్సును కరిగించిన కొండ. దొంగకు పరలోక ద్వారము తెరచిన కొండ. అన్యులను మార్చినది. స్వజనులలో మార్పు కలిగించినది. శాపగ్రస్థమైన ఈ 'గొల్గొతా' ఆశీర్వాద భూయిష్టమైనది. శాంతికి నిలయమైనది, మరణశిక్షకు మార్గమైన ఈ కొండ పరలోకమునకు బాటయైనది. నేడే ఈ కల్వరి కొండకు చేరి ఆ ప్రభువు ప్రేమను రుచి చూచి క్షమాపణ పొందుదము! రండి. ప్రార్థించండి!

-యన్.జయపాల్

**ఒక్క నిముషం ఆగండి!**

కల్వరి ప్రేమధార ఉచితంగా పొందుచున్నవారిలో మీరూ ఒకరైతే దయచేసి కనీస విరాళము రూ. 250/- పంపి, పత్రికాభివృద్ధికి తోడ్పడండి!

# హోసన్నా-జయము



హోసన్నా అనగా 'జయము' అని అర్థము. యేసు క్రీస్తు సిలువ వేయబడుటకు ముందు చివరిసారిగా యెరూషలేములో ప్రవేశించినప్పుడు ఆయన గాడిద పిల్ల నెక్కి వచ్చుచుండగా, ప్రజలు తమ బట్టలను దారి పొడుగునను పరచిరి; కొందరు, పొలములలో నరికిన కొమ్మలను పరచిరి. మరియు ఆయనకు ముందు వెళ్లుచుండిన వారు, వెనుక వచ్చుచుండిన వారు జయము ప్రభువు పేరిట వచ్చువాడు స్తుతింపబడుగాక... సర్వోన్నతమైన స్థలములలో జయము అని కేకలు" వేయుచుండిరి. (మార్కు 11:7-10)

అయితే యేసు క్రీస్తు రాజుగా ఊరేగుటలో జయము కాదని, ఆయన సిలువ ద్వారా సాతానును ఓడించి, మనకు జయమివ్వనెయున్నాడని అనేకులు ఆ దినమున గుర్తించలేదు. ఆయన రాజుగా ఉంటే మనకు జయమనుకొన్నవారే కొద్ది రోజులలోనే అలాగైతే యూదుల రాజని మీరు చెప్పువానిని నేనేమి చేయవలెనని పిలాతు అడుగగా- సిలువ వేయుము, సిలువ వేయుము అని కేకలు వేసిరి. (మార్కు 15:12,13) ఆదివారము నాడు 'హోసన్నా జయము' అని కేకలు వేసినవారు నాలుగు రోజులలోనే 'సిలువవేయుడి, సిలువవేయుడి' అని అరిచారు.

ఈ నాడనేకులు ఆలయాల్లో హోసన్నా గీతాలు పాడుచు, అవతలికి వెళ్ళి సిలువ వేయుడి అని అరిచేవారిగా ఉండటం ఎంత విచారం ! గనుక ఆది వారం అనందించేవారిగా శుక్రవారం సిలువ వేసేవారిగా, ఉండక; అన్నివేళలా సిలువయందే అతిశయిద్దాం!

-డా.జయపాల్

# క్రీస్తు దేహము




| | | |
|---|---|---|
| 1. శిరము | ముండ్ల కిరీటమును ధరించెను | (మత్తయి 27:29) |
| 2. చెక్కిళ్ళు | రాణువ వారి అరచేతి దెబ్బలు తినెను | (యోహాను 18:22) |
| 3. ముఖము | ఉమ్మి వేయబడెను | (మార్కు 15:19) |
| 4. భుజము | సిలువను గొల్గొతా వరకు మోసెను | (యోహాను 19:17) |
| 5. చేతులు | శిష్యుల పాదములను కడిగెను | (యోహాను 13:5) |
| 6. కన్నులు | యెరూషలేము కొరకు యేడ్చెను | (లూకా 19:41) |
| 7. చెవులు | సిలువపై దొంగ చేసిన ప్రార్థన వినెను | (లూకా 23:43) |
| 8. నడుము | బానిసవాలె తువాలు కట్టుకొనెను | (యోహాను 13:14) |
| 9. వీపు | పిడిగుద్దులను,కొరడా దెబ్బలను తినెను | (మార్కు 15:15) |
| 10. పాదములు | సముద్రపు తుఫాను కెరటాలపై నడిచెను | (మార్కు 6:48) |
| 11. మోకాళ్ళు | ప్రార్థించుటకై మోకరిల్లెను | (లూకా 22:41) |
| 12. దేహము | సిలువ వేయబడెను | (లూకా 23:23) |



పరీక్షించుకొందాం!

# నీ త్యాగము, నా త్యాగము త్యాగమేనా?





ఆఫ్రికా ఖండానికి జీవిత సర్వస్వాన్ని అర్పణచేసుకొన్న త్యాగమూర్తి డేవిడ్ 'లివింగ్ స్టన్' ఇలా అన్నారు!

"నా జీవనాన్ని, సర్వస్వాన్ని ఆఫ్రికాకు అంకితం చేయడంలో త్యాగం చేసానని ప్రజలు నన్ను పొగుడు చున్నారు. అసలు దానిని త్యాగం అంటామా ! దేవునికి మనం ఎంత ఋణపడి వున్నాము ? ఆ ఋణాన్ని మనం తీర్చాలంటే ! మనవల్ల అయ్యే పనేనా ? ఆ ఋణాన్ని తీర్చడంకోసం అతి స్వల్పముగా నేను చేసిన త్యాగం త్యాగమని అనిపించుకోదు.

పైపెచ్చు నేను పడిన కష్టానికి, శ్రమకి, ద్వివిధ బహుమానాలు చేతికందుతున్నప్పుడు అది త్యాగంకాదని నా భావన. ఎందుచేతనంటే అంధకారంలో అలమటిస్తోన్న ఆత్మల రక్షణార్థం జీవితం పరమార్థమవుతుందనే తృప్తి, ఇహం విడిచాక పరలోకంలో ప్రభువు ముందర మెప్పు కలుగుననే నిశ్చల నిరీక్షణ. క్రీస్తు సేవలో త్యాగాలు చేస్తున్న ప్రతిమిషనరీని ఆత్మానందంలో ముంచెత్తుతాయి.

అందుచేత దానిని త్యాగమనే దానికంటే ధన్యత అంటే సబబేమో! అనుక్షణం అనిశ్చయత, ఆందోళన, వ్యాధి. భయాలు, సు:ఖ శాంతుల శూన్యం. ఇవన్నీ కలగలుపుగా మనపైబడి ఆత్మను అనుమాన ఆవేదనలకు గురిచెయ్యోచ్చు. అయితే క్రీస్తు పునరాగమనంలో మనలో బయలుపరచబడబోతున్న పరలోక మహిమతో పోల్చితే ఇవన్నీ గడ్డిపరకతో కూడా సమంకావు.

మరోమాట చెబుతాను! శాశ్వత శోభ లతో విలసిల్లే పరలోక పట్టణాన్ని, పరమ తండ్రి మహోన్నత సింహాసనాన్ని విడిచిపెట్టి దైవ కుమారుడు పాపపు కుళ్ళు తో కంపుకొడుతున్న భూలోకానికి వచ్చాడు! ఎందుకు ? పాప శాపాల్లో క్షీణించిపోతున్న మానవాళికి మోక్షరాజ్యం ప్రసాదించాలని,భూత, భవిష్యత్, వర్తమాన కాలాల్లోని సకల ప్రజల పాపపు శిక్షను సిలువ కొయ్యమీద అనుభవించాలని!

ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వముయొక్క మూర్తిమంతమునై యుండి. తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయములో శుద్ధీకరణ తానేచేసి ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను. అంతటి దైవకుమారుని త్యాగం ముందు నీ త్యాగం, నా త్యాగం, త్యాగమేనా ?"

-డా.జయపాల్

# అయ్యో! నేనే యేసును సిలువ వేసితిని



యెరూషలేములోని ఒక పాత ఇనుప సామానులమ్మే దుకాణం ఉన్నది. రోమా సైనికుడొకడు కంగారుగా వచ్చి ఏ అబ్బాయ్! మీ షాప్ లో మేకులున్నాయా? అని అడిగాడు. అందుకా దుకాణాదారుడు 'ఉన్నాయండి' కాని చిన్నవా? పెద్దవా? ఎన్నికావాలి? అన్నాడు. అందుకా సైనికుడు ఆరంగుళాలున్నంత పెద్దవి కావాలి, ఒక నాలుగుంటే చాలు అన్నాడు. 'అంత పెద్ద మేకులెందుకండి? అయినా చూస్తానుండండి' అంటూ ఆ దుకాణాదారుడు వెదకి, 'అయ్యా! మూడు మేకులు మాత్రమే ఉన్నాయి; ఇవి కూడా చాలా పాతవి, తుప్పు పట్టిపోయి ఉన్నాయ్. ఇవి మీకు పనికొస్తాయా?' అన్నాడు.

అందుకా సైనికుడు 'బ్రహ్మాండంగా పనికొస్తాయ్! ఎంత?' అన్నాడు. అందుకతడు, 'పాత మేకులు కదండీ! ఎంతో కొంత యివ్వండి' అనగా ఆ సైనికుడు కొన్ని నాణెములు ఇచ్చాడు. ఆ చిల్లర నాణెములు తీసుకొంటున్న ఆ దుకాణాదారుడు. 'అయ్యా! ఒక సందేహం; ఇంత తుప్పు పట్టిన మేకులు దేనికొరకు తీసుకెళ్తున్నారండీ!' అని అడిగాడు. దానికా సైనికుడు 'ఇవి ఆ బోధకుని కాళ్లు, చేతులు సిలువకు కొట్టుటకు'.'ఆ బోధకుడంటే..గ్రుడ్డివారికి కళ్లు, మూగవారికి నోరు యిస్తూ జాలి, దయ, ప్రేమలతో నిండిన యేసుక్రీస్తా?' "అవునయ్యా! అతడే! ఆ నజరేయుడైన యేసే! అతనిని ఈ రోజు సిలువ వేస్తున్నాము" అన్నాడు.

అందుకా దుకాణాదారుడు 'నా మేకులు నాకిచ్చెయ్యండి; ఇవిగోండి మీ నాణెములు' అన్నాడు ఆవేదనగా! అందుకా సైనికుడు ఇవ్వనే ఇవ్వను, నాకు కావలసినవి దొరికినవి' అన్నాడు. అందుకతడు 'అయ్యా! కావాలంటే నా దుకాణం అంతా తీసుకోండి. గాని నా మూడు మేకులు నాకిచ్చెయ్యండి; ఆ ప్రేమమూర్తిని సిలువ వేయుటకు, నా దుకాణంలోని మేకులను నేనివ్వను' అని రోదించాడు.

అయితే ఆ సైనికుడు, ఆ మేకులను తీసుకొని యేసును సిలువ వేయుటకు వెళ్ళిపోయాడు. ఆ దుకాణాదారుడు రొమ్ము బాదుకొంటూ, 'అయ్యో! యేసును సిలువ వేయుటకు నేను మేకులిచ్చితినే! అయ్యయ్యో! యేసు ప్రభువును సిలువ వేయుటకు నేను కూడా కారణమైతినే! అయ్యా! యేసయ్యా నన్ను క్షమించు, నేనే నిన్ను సిలువ వేసితి' అని పశ్చాత్తాపపడి రక్షించబడెను.

అవును, "మన యతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను మన దోషములను బట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది."(యెషయా 53:5) -యన్.జయపాల్

మీకు తెలుసా ?

# INRI అంటే

యేసుక్రీస్తును సిలువవేసిన సిలువపై కనబడు INRI అనుమాటకు అర్థము

| | | | | |
|---|---|---|---|---|
| I | IESUS | (హెబ్రీ భాషలో) = | JESUS | (యేసు) |
| N | NUZARENUS | (హెబ్రీ భాషలో) = | OF NAZARETH | (నజరేయుడగు) |
| R | REX | (హెబ్రీ భాషలో) = | KING | (రాజు) |
| I | IUDAEONUM | (హెబ్రీ భాషలో) = | OF JEWES | (యూదుల) |

"మరియు పిలాతు-యూదుల రాజైన నజరేయుడగు యేసు అను పై విలాసము వ్రాయించి సిలువ మీద పెట్టించెను.అది హెబ్రీ గ్రీకు రోమా భాషలలో వ్రాయబడెను" (యోహాను 19:19, 20)

మత్తయి,యోహానులు INRI మాటలకు హెబ్రీ భాషలో తర్జుమాను వ్రాసారు.ఆ మాటకు "ఇతడు యూదుల రాజైన యేసు" (మత్తయి 27:36), "యూదుల రాజైన నజరేయుడగు యేసు"(యోహాను 19:19) అని అర్థము! మార్కు లాటిన్ భాష అర్థాన్ని వ్రాసెను. "యూదుల రాజైన యేసు". (మార్కు 15:26) లూకా గ్రీకు భాష అర్థాన్ని వ్రాసెను. "ఇతడు యూదుల రాజు". (లూకా 23:38)

సాధారణంగా సిలువ వేయబడిన వాని సిలువకు, వారు చేసిన నేరముల పట్టీని సీలలతో కొట్టేవారు! నేరము చేయని ప్రభువు, తాను యూదుల రాజును అని చెప్పటమే నేరమని ఎంచిరి గనుక "యూదుల రాజైన నజరేయుడగు యేసు" అను విలాసము పిలాతు వ్రాయించి, సిలువ మీద పెట్టించెను. (యోహాను 19:17-21)

అయితే మన ప్రభువు యూదుల రాజే కాదు; రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువని' (I తిమోతి 6:15); త్వరలో రారాజుగా రాబోతున్నాడని (ప్రకటన 22:7,12), ఆయన యందు విశ్వాసముంచినవారు "రాజులైన యాజక వంశములో దేవుని సొత్తయిన ప్రజలుగా ఉందురని (1 పేతురు 2:9) బైబిలు ప్రబోధిస్తున్నది!"

## నన్ను బలపరుచు వాని యందే సమస్తం చేయగలను

* "నేను చెయ్యబోను" అనేది బికారితనం!
* "నాకు తెలియదు" అనేది సోమరితనం
* "నేను చెయ్యలేను" అనేది నిరుత్సాహపు గుణం!
* "నేను చేయవలసి యున్నది" అనేది మేలు కొనడం!
* "నేను ప్రయత్నిస్తాను"అనేది తన కాళ్ళ మీద తాను నిలబడటం!
* "నేను చేయగలను" అనేది విజయ మార్గం
* "నేను చేస్తాను"అనేది కార్య సాధన!
* "నేను చేసాను" అని చెప్పేవాడు విజయసాధకుడు!

లోకములో ఎవ్వరూ సాధించలేని సకల మానవులకు కలుగు రక్షణ-విమోచన కార్యమును చేసినవాడు మన విజయసాధకుడైన క్రీస్తు ఒక్కడే! (యోహాను 19:30)

-ఎడిటర్



# యేసు క్రీస్తు ను గురించిన ప్రవచన నెరవేర్పులు

| | |
|---|---|
| ▲ మరణం | (ఆది 2:17; హెబ్రీ 2:9) |
| ▲ దిగంబరత్వము | (ఆది 3:7; యోహాను 19:23) |
| ▲ శాపము | (ఆది 3:17; గలతీ 3:13,14) |
| ▲ ముండ్ల తుప్పలు | (ఆది 3:18; యోహాను 19:5) |
| ▲ చెమట | (ఆది 3:19; లూకా 22:44) |
| ▲ ఖడ్గము | (ఆది 3:24; యోహాను 19:34) |
| ▲ ముప్పది నాణెములు | (మత్తయి 26:15) |
| ▲ పేతురు ప్రభువును ఎరుగనని ముమ్మారు బొంకుట | (మత్తయి 26:34) |
| ▲ ప్రార్థన | (మత్తయి 26:37 |
| ▲ మత్తయి 26 | |
| ▲ నిరపరాధ రక్తము | (మత్తయి 27:4,19) |
| ▲ శారీరక, మానసిక, ఆధ్యాత్మిక | (మత్తయి 27:27) |
| ▲ ఆభరణాలు - ఎఱ్ఱని అంగీ, ముండ్ల కిరీటము, రెల్లు | (మత్తయి 27:28,29) |
| ▲ మూడు సిలువలు / ముగ్గురు సిలువ వేయబడుట | (మత్తయి 27:38) |
| ▲ హేళన | (మత్తయి 27:39-43) |
| ▲ మూడు గంటల సేపు చీకటియగుట | (మత్తయి 27:45) |
| ▲ మూడు భాషలలో ఆయనను గూర్చి సిలువపై వ్రాయబడుట | (యోహాను 19:19,20) |
| ▲ ముగ్గురు మరియలు సిలువ యొద్ద ఉండుట | (యోహాను 19:25) |
| ▲ చేతులలో, ప్రక్కలో గాయములు | (యోహాను 20:25) |
| ▲ కల్వరి, గొల్గొతా, కపాలము | (లూకా 23:33; యోహాను 19:17) |

SCAN QR CODE
కల్వరి దర్శనం టివి కార్యక్రమాలకు మీ విరాళములను పంపుటకు
FOR ONLINE TRANSACTION
JAYAPAUL FOUNDATIONS ICICI Bank
A\c No: 021205006901 IFSC: ICIC0000212
For more details: 8939 39 39393 (10am to 10-pm
Visit Our Website
www.jayapaul.org

--యన్.జయపాల్

# ఏడు మాటల ప్రసంగము

* సిలువపై వ్రేలాడుచున్న క్రీస్తువంటి బోధకుడు మరియొకడు లేడు!
* సిలువవంటి బలిపీఠము మరియొకటి లేదు!
* కల్వరి కొండపై ఉన్న జనసమూహము వంటి సభ మరియొకటి లేదు!
* భయంకరమైన వేదనలో క్రీసు సిలువలో నుండి పలికిన ఏడు మాటల ప్రసంగము వంటి ప్రసంగము మరియొకటి లేదు!

పరిపూర్ణ సంఖ్యయైన 'ఏడు'లో సంపూర్ణ వర్తమానమున్నది.

ఈ వర్తమానములో...

1. **క్షమించుట ఏలాగు?** (లూకా 23:34)
   తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము
2. **ఆదరించుట ఏలాగు?** (లూకా 23:43)
   నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువు.
3. **జాలి, ప్రేమ చూపుట ఏలాగు?** (యోహాను 19:26,27)
   ఇదిగో నీ కుమారుడు, ఇదిగో నీ తల్లి.
4. **సహించుట ఏలాగు?** (మత్తయి 27:46)
   నా దేవా, నా దేవా!
5. **శ్రమపడుట ఏలాగు?** (యోహాను 19:28)
   నేను దప్పిగొనుచున్నాను.
6. **సాధించుట ఏలాగు?** (యోహాను 19:30)
   సమాప్తమైనది.
7. **చనిపోవుట ఏలాగు?** (లూకా 23:46)
   నీ చేతులకు నా ఆత్మను అప్పగించుచున్నాను.

-డా.జయపాల్


## సిలువ ధ్యానాలు

8939393939

శ్రమల దినములలో ధ్యానించుటకు

1. సిలువ ప్రేమ (క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు) రూ. 45.00
2. సిలువ మూర్తి శిష్యులు (పన్నెండు మంది శిష్యులు క్లుప్త చరిత్ర) రూ. 45.00
3. ప్రభువా! నన్ను కనికరించుము (బొంకిన పేతురు, అప్పగించిన యూదా) రూ. 30.00

కనీస విరాళము (రూ. 150 పంపి పొందగలరు) 9100100888




# క్రైస్తవుని గుణాలు

(మత్తయి 5:13-16)

## I. లోకమునకు ఉప్పు

1. ఉప్పు అన్ని కాలములలో ఉపయోగించ (కొలస్స 4:6) బడుతుంది!
2. ఉప్పు భద్రపరుస్తుంది! (మనము సత్యాన్ని భద్రపరచవలసి ఉంది)
3. ఉప్పు దాహాన్ని పుట్టిస్తుంది!(ప్రకటన 22:17) (అదే జీవితాన్ని నిలుపుతుంది!
4. ఉప్పు ఘనీభవించిన మంచును కరిగిస్తుంది! (మానవాళి యొక్క పాషాణ పాప హృదయాలను)
5. ఉప్పు గాయాలను మాన్పుతుంది! (మానవుల హృదయ గాయాలను)

## II. లోకమునకు వెలుగు

1. వెలుగు సూచనల నిస్తుంది!
2. వెలుగు మార్గదర్శకమిస్తుంది! (దీపస్థంభాలు) (కీర్తన 119:105)
3. వెలుగు చీకటిలోనికి చొచ్చుకుపోయి: చెడును, దౌష్ట్యాన్ని బయటపెడుతుంది! (యోహాను 3:19-21)
4. వెలుగు పాపాన్ని నివారిస్తుంది! (చీకటిలో వెలిగే హెచ్చరిక దీపాలు)
5. వెలుగు ఎదుగుదల నిస్తుంది! (మొక్కలు)

## III. కొండమీద పట్టణము

1. కొండమీద పట్టణాన్ని అందరూ చూస్తారు!
2. కొండమీద పట్టణం ఒక సరిహద్దుగా, మార్గదర్శిగా ఉంటుంది! (ఇతరులు మనలో మంచి మాదిరిని చూస్తారు!)
3. కొండమీద పట్టణం మంచి రక్షణను, కాపుదలను యిస్తుంది!
4. కొండమీద పట్టణం మంచి దృశ్యాన్ని, పరిశీలనను యిస్తుంది!
5. కొండమీద పట్టణము జీవితము యొక్క అభివృద్ధిని చూపిస్తుంది!

-యన్-జయపాల్

# సిలువ యెద్ద వినబడిన మాటలు

**1. అధిపతి**
ఆయనయందు ఏ దోషమును నాకు కనబడలేదు (యోహాను 19:6)

**2. సైనికులు**
నీవు యూదుల రాజువైతే నిన్నునీవే రక్షించుకొనుము. (లూకా 23:37)

**3. ప్రజలు**
వీనిని సిలువ వేయుము,సిలువ వేయుము. (లూకా 23:21)

**4.అధికారులు**
వీడు ఇతరులను రక్షించెను,వీడు దేవుడేర్పరచుకొనిన క్రీస్తు అయిన యెడల తన్ను తానురక్షించుకొనును (లూకా 23:35)

**5. నేరస్థుడు**
ఈయనఏ తప్పిదమును చేయలేదు. (లూకా 23:41)

**6.శతాధిపతి**
ఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడైయుండెను (లూకా 23:47)

**7. యేసు**
తండ్రీ, వీరేమి చేయుచున్నారో గనుక వీరిని క్షమించుము (లూకా 23:34)

## సిలువ గుర్తు

'పన్నెండవ లూయిస్' యను ఫ్రాన్స్ దేశపు రాజుకు తాను సింహాసన మధిష్ఠించక పూర్వము అనేక మంది శత్రువులుండిరి. రాజ్యాధికారము స్వీకరించగానే తన శత్రువుల పేర్లన్నిటితో ఒక జాబితా తయారుచేసి, వారి పేర్లకెదురుగా నల్లని సిలువ గుర్తులు వేసెనట!

ఆ విషయం తెలుసుకున్న శత్రువులందరు పారిపోయారు. అయితే రాజు వారందర్ని పిలిపించి, క్రీస్తు సిలువ క్షమా హృదయాన్ని నేను నిత్యము జ్ఞాపకం చేసుకొనటానికై మీ పేర్లకెదురుగా నల్లని సిలువ గుర్తులు వేసాను. ఇప్పుడు మిమ్మల్నందరినీ "క్షమిస్తున్నాను" అన్నాడట! (మత్తయి 6:14, 15 చదవండి)

Pray

# February Ministry

Praise

*Revive Us Again, O God! I Know You Will! Give Us A Fresh Start!*

Psalms 85:6













DR. జయపాల్ గారికి దేవుడు అనుగ్రహించిన 73 వ పుట్టిన రోజు సందర్భముగా రిలీజ్ చేసిన ఈ క్రొత్త పాటను మీరు విన్నారా? దయచేసి వినండి.

DR JAYAPAUL



Pray

# March Ministry

Praise












# పునరుత్థాన శక్తి కలిగియుందాము



"ఈమాట నమ్మదగినది. ఏదనగా మనమాయనతో కూడ చనిపోయిన వారమైతే, ఆయనతో కూడ బ్రతుకుదుము". (II తిమోతి 2:11)

మనము క్రీసుతో కూడా చనిపోయిన యెడల ఆయనతో కూడ జీవించుదుమని నమ్ముచున్నాము (రోమా 6:8),మనలో అనేకులము క్రీస్తుతో కూడ జీవించవలెనని, ఆయనతో కూడ యుగయుగములు ఆయన పరలోక రాజ్యములో నివసించవలెనని ఆశించుచున్నాము. గాని ఆయనతో కూడా చనిపోవుటకు,మన ప్రాచీన స్వభావమును ఆయనతో కూడా సిలువ వేయుటకు ఎంతమందిమి సిద్ధముగా యున్నాము?

గోధుమ గింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును. అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును. (యోహాను 12:24) మన స్వార్ధము, మన అహం చచ్చిన రోజునే మనం క్రీస్తు కొరకు ఫలిస్తాం. పాత ఆదాము స్వభావమును అనుదినము చంపుకొంటూ క్రీస్తు ఇచ్చు నూతన స్వభావమును ధరించుకొన్నప్పడే ఫలించెదము! భక్తుడైన పౌలు "నేను దినదినము చనిపోవుచున్నాను" (I కొరింథీ 15:31) అని చెప్పుచున్నాడు.

"కావున భూమి మీద ఉన్న మీ అవయవములను అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయుడి (కొలొస్స 3:5)." మీరు క్రీస్తుతో కూడా లేపబడినవారైతే పైనున్నవాటినే వెదకుడి అక్కడ క్రీస్తు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండియున్నాడు.పైనున్నవాటి మీదనేగాని భూసంబంధమైన వాటి మీద మనస్సుపెట్టుకొనకుడి; ఏలయనగా మీరు మృతి పొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడి యున్నది. (కొలొస్స 3:1,3) హల్లెలూయ!

చచ్చిన వ్యక్తికి ఇక భూసంబంధమైన వాటి మీద మనసు ఉండదు. చచ్చిన వ్యక్తికి ఎంత డబ్బు చూపించి ఇచ్చెదను అనినను వాడు కదలడు,మెదలడు.అనేకులు దూషించి అవమానించినను అతనిని తిరిగి దూషించడు. వాడిని ఎంత పొగడినను ఉబ్బి కూర్చొనడు. ఎటువంటి పాపము అతనిని శోధించలేదు. లోకము అతనిని ఆకర్షించలేదు.కారణం;అతను చచ్చినవాడు. మనము ఈ లోకము విషయంలో చచ్చినవారమైనపుడు లోకము, పాపము మనలను ఆకర్షించలేదు. పాపమును మరణమును జయించిన క్రీస్తు తన పునరుత్థానపు శక్తిని మనకు అనుగ్రహించును గాక!

డా. జయపాల్

ఈ పత్రిక ఉచితం కాదు కనీస విరాళము రూ.250/-





## క్రీస్తు సమగ్ర పరిచర్య (3 1/2 సం||రాల కాలము)

| | |
|---|---|
| 26 AD - 27 AD- | యోహాను బహిరంగ పరిచర్య, క్రీస్తు బాప్తిస్మము పొందుట, అరణ్యములో శోధింపబడుట. |
| 27AD - 28 AD- | యోహాను పరిచర్య ముగింపు, క్రీస్తు పరిచర్య ప్రారంభము, క్రీస్తు బహిరంగ పరిచర్యలో మొదటి పస్కా నీకొదేముతో క్రీస్తు సంభాషణ, ఆత్మీయ పంటకై సవాలు చేయుట |
| 28AD - 29 AD- | శిష్యులను సేవకు పిలుచుట, రెండవ పస్కా (సువార్తల్లో చెప్పబడలేదు), గలిలయలో పరిచర్య, పర్ణశాలల పండుగ, సబ్బాతును గురించిన అపోహలు, కొండ మీద ప్రసంగము. |
| 29AD - 30 AD- | క్రీస్తును బహిరంగముగా తృణీకరించుట, ఉపమానములతో సేవ ప్రారంభము, చివరిగా గలిలయ పరిచర్య, మూడవ పస్కా, జీవాహారము తానే అని చెప్పుట. గలిలయ పరిసరాలలో సేవ, తానే మెస్సీయగా ప్రత్యక్షీకరించుట. |
| 30 AD- | సమర్పణ పండుగ, పెరియా చుట్టుప్రక్కల పరిచర్య, శ్రమల వారము, మరణము, పునరుత్థానము, ఆరోహణుడగుట. |

## ఖాళీ సమాధి

ఒక క్రైస్తవ మిషనరీ, ఒక ముస్లిము సోదరుడు తమతమ విశ్వాసమును గురించి మాట్లాడుకుంటున్నారు.

ముస్లిము సోదరుడు ఇస్లాం మత విశిష్టతను గురించి మిషనెరీగారికి నొక్కి చెప్పాలనే ఉబలాటంతో "చూడండి, మేము మక్కాకు వెళ్ళినప్పుడు కనీసము ఒక గోరీనైనా చూస్తాము. కాని, మీ క్రైస్తవులు యెరూషలేము వెళ్ళునపుడు మీరు చూడటానికి ఒక్క ఖాళీ సమాధి తప్ప మరేమీ లేదు" అన్నాడు.

అందుకు మిషనెరీగారు "అయ్యా! నిజమే! అయితే అక్కడే ఉంది తేడా అంతా, మహమ్మదు ప్రవక్త చనిపోయి శవపేటికలో ఉంచబడ్డాడు. లోకములోని మిగిలిన మత స్థాపకులందరూ అదే విధంగా మరణించి, వారి వారి సమాధులలో ఉంచబడ్డారు.అయితే, క్రీస్తు ఒక్కడు మాత్రమే సమాధిని, మరణాన్ని జయించిపునరుత్థానుడయ్యాడు. భూలోకములోను, పరలోకములోను సర్వాధికారం ఆయన కివ్వబడింది. నిరంతరం ఆయన సజీవుడుగా ఉన్నాడు. ఆయన త్వరలో రాబోతున్నాడు" అని జవాబిచ్చాడు."నేను మొదటివాడను కడపటివాడను జీవించువాడను; మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను."(ప్రకటన 1:18)

-ఎడిటర్

# మీరు కడుగబడ్డారా?

ఒక సువార్తికుడు వీధిలో వెళ్తూ ఉంటే ఒక సబ్బులు తయారు చేసే కంపెనీ ఓనర్ కలిసాడు. ఆ ఓనర్ ఇలా అన్నాడు "నీవు ప్రకటించే సువార్త అంత మంచిది కాదేమోనయ్యా! ప్రపంచంలో ఇంకా చాలామంది నీచులు, పాపులు అలాగే ఉన్నారు" అన్నాడు.

ఆ సువార్తికుడికి వీధిలో బురదతో ఆడుకొంటున్న ఒక చిన్నబాలుడు కనిపించాడు. వాడికి తల నుండి పాదాల వరకు అంతా బురద ఉంది. సువార్తికుడు. సోపుల కంపెనీ యజమానితో, "నీవు తయారు చేసే సబ్బు అంత మంచిది కాదేమోనయ్యా! చూడు, ప్రపంచంలో ఇంకా చాలా బురద అలాగే ఉంది" అన్నాడట.

అందుకు సోపుల కంపెనీవాడు వెంటనే "సబ్బును వాడితే కదయ్యా బురద పోయేది! నేను చెప్పేది నమ్మి, వారు సబ్బును ఉపయోగిస్తే కదా వారి మురికి పోయేది"అన్నాడట. అందుకు సువార్తికుడు "నా జవాబు మీరే చెప్పారు! మీరు సువార్తను, క్రీస్తును అంగీకరించి నమ్మి, మీ పాపములు ఒప్పుకొని, పశ్చాత్తాపపడితే గదండీ మీ పాపములు కడుగబడేది" అన్నాడట!

"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును" (I యోహాను 1:9)





(2013,2017,2018,2019) ఈ కల్వరి ప్రేమధార ద్విమాస పత్రికలు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరము స్పైరల్ బౌండ్ బుక్స్ గా సిద్ధముగా ఉన్నవి

ఈ బౌండ్ బుక్స్ ను రూ:500/- లకే అందిస్తున్నాము

BOOK NOW
8939393939
G Pay 9100 100 888

ఈ కల్వరి ప్రేమధార త్రైమాసిక పత్రికను మీరు క్రమముగా పొందుకోవాలంటే కనీస వార్షిక విరాళము రూ:250/- 9100100888






# అయ్యో యూదా

యేసు ప్రభువు కొండ ఎక్కి రాత్రంతా ప్రార్థించిన తర్వాత ఎన్నుకొనిన పన్నెండు మంది శిష్యులలో యూదా ఇస్కరియోతు ఒకడు(లూకా 6:12,13). ప్రభువు అతని హృదయమును ఎరిగియున్నప్పటికిని అతనికి అవకాశము ఇచ్చెను. యేసు ప్రభువుతో ఉన్న మూడున్నర సంవత్సరములలో అతడు రక్షించబడి, పరిశుద్ధ పరచబడుటకు, అనేక అవకాశములు ఉన్నవి. కాని అతడు ఆ తరుణములను ఉపయోగించుకొనలేదు.

ప్రభువునందు విశ్వాసముంచలేదు, (యోహాను 6:64) అతడు పవిత్ర పరచబడలేదు (యోహాను 13:10) అతని దొంగ బుద్ధి మారలేదు (యోహాను 12:6).ప్రభువు అతనిని ప్రేమించి పరిచర్య అప్పగించెను గాని అతడు ఆ పరిచర్యను పోగొట్టుకొనెను (అపొ.కార్య. 1:25).

ప్రభువును ముప్పై వెండి నాణెములకు అమ్మి, ముద్దుపెట్టుకొని సైనికులకు అప్పగించిన తర్వాత ప్రభువును చిత్రహింసలు చేయడం చూచి పశ్చాత్తాపపడి ఆ ముప్పై నాణెములు ప్రధాన యాజకుల యొద్దకు తెచ్చి నేను నిరపరాధి రక్తమును అప్పగించి పాపము చేసితినని ఒప్పుకొనెను గదా (మత్తయి 27:3-5); ఇది మారుమనస్సు కాదా అని కొందరు అనుకొందురు.ఈ దు:ఖము లోక సంబంధమైనదే కాని దైవచిత్తానుసారమైనది కాదు. అతడు పశ్చాత్తాపపడ్డాడు. ముప్పై నాణెములు తిరిగి ఇచ్చివేసాడు. పాపం చేసానని ఒప్పుకొన్నాడు. అంతా బాగానే ఉంది కాని, అతడు క్రీస్తు దగ్గరకు రాలేదు. సిలువ చెంత చేరి గాయపడిన ప్రభువు పాదాలు పట్టుకొని- ప్రభువా, ద్రోహినైన నన్ను క్షమించు అని అడిగియుంటే తప్పకుండా క్షమాపణ పొందియుండేవాడు.

కాని విశ్వాసము లేని పశ్చాత్తాపము, ప్రభువు పాదాల యొద్దకు చేరని పాపపు ఒప్పుకోలు వలన ప్రయోజనము లేదు. కనుకనే సమాధానము లేని యూదా పోయి ఉరిపెట్టుకొని చచ్చి, తన చోటుకి పోయెను. అందువలననే క్రీస్తు తన్ను అప్పగించిన వానిని గురించి, ఆ మనుష్యుడే పుట్టకుండిన వానికి మేలని, అభ్యంతరములు రాక తప్పవుగాని ఎవరి వలన అభ్యంతరములు వచ్చునో వారికి శ్రమ అని చెప్పెను. యూదా ఇస్కరియోతు నాశన పుత్రుడని అన్నట్లుగానే (యోహాను 6:70) అతడు ఉరిపోసుకొని తన చోటుకి వెళ్ళెను (అపొ.కార్య 1:25). కాబట్టి ఇంత గొప్ప రక్షణ నిర్లక్ష్యము చేసిన యెడల మనము తప్పించుకొనలేమని గుర్తించి (హెబ్రీ 2:3), ప్రభువు సన్నిధిలో మన పాపములను ఎప్పటికప్పుడు ఒప్పుకొని విడిచిపెట్టుదము. -యస్ . జయపాల్

సిలువ మూర్తి శిష్యులు అనే పుస్తకములో 12 మంది శిష్యుల జీవిత చరిత్ర పొందుపర్చడం జరిగింది కావలసిన వారు కనీస విరాళము రూ:70/- GPAY : 9100100888 పంపి పొందుకోగలరు

# దయచేసి గమనించండి..! సహకరించండి..!

- మీ అడ్రస్ లు అన్నింటిని కంప్యూటర్ లో సరిచేయుచున్నాము. గనుక మీ అడ్రస్ లో లోపాలు ఉంటే దయచేసి వివరముగా మీ పూర్తి చిరునామాను మరియు మీ ఫోన్ నెంబర్ ను తెలియజేయండి!
- మీ అడ్రెస్స్ లో మార్పు ఉన్నా, ఒకటి కంటే ఎక్కువ పత్రికలు వస్తున్నా, ఏ పేర్లతో వస్తున్నాయో దయచేసి వివరముగా ఒక ఉత్తరం వ్రాసో, ఫోన్ ద్వారానో మాకు తెలియజేయండి!
- మీరు పత్రికను కొనసాగించాలని కోరినట్లైతే, క్రమముగా పత్రికకు సంవత్సరపు రుసుమును పంపి సహకరించగలరు!
- పత్రిక విషయము, రుసుము పంపిన విషయము, ఇంకా ఇతర వివరములు కొరకు దయచేసి మీరు ఆఫీస్ నెంబర్- 8939 39 3939కు ఉదయం 10 గం॥ నుండి రాత్రి 10 గంటల మధ్యలోనే చేయగలరు.
- మీ విరాళములను M.O లేక Cheque ద్వారా కూడా పంపించవచ్చు. వాటిని N JAYAPAUL పేరున మాత్రమే పంపండి!
- మీరు మీ కానుకలను ఆన్లైన్ ద్వారా పంపిస్తే ఏ బ్యాంకు ద్వారా, ఎంత పంపారో అన్నది Whatsapp- 9500001111 ద్వారానో లేక ఉత్తరం ద్వారానో తెలియజేయండి! అప్పుడు మీకు రసీదులు పంపుటకు సహకరించిన వారౌతారు!
- మీ విరాళములను ఇవ్వబడిన ఈ QR Codeను Scan చేసుకొని పంపించవచ్చును

GPAY/PHONE PAY: **9100100888**

FOR MORE DETAILS:

SBI **N JAYAPAUL**
A/C NO: 43513648360
IFSC CODE: SBIN001732
BRANCH: MRC NAGAR

Address:
**CALVARY CHURCH CHENNAI**
NO: 29, NEW COLONY ROAD
VELACHERY, BEHIND T.C.S COMPANY
CHENNAI-600042

ప్రతిరోజు యూట్యూబ్ లో వచ్చే కార్యక్రమాలను వీక్షించుటకు DR JAYAPAUL YOUTUBE PAGE ను సబ్స్క్రయిబ్ చేసుకోండి

Like Comment Share

Subscribe







# క్రీస్తే మన సహాయకర్త

"ప్రభువా, యెవని యొద్దకు వెళ్ళుదుము ? నీవే నిత్యజీవపు మాటలు గలవాడవు"
(యోహాను 6:68)

మనకు కొంచెము కష్టములు, వ్యాధులు రాగానే, మన బంధువుల దగ్గరకు, వైద్యుల దగ్గరకు పరుగెత్తెదము గాని "రాజులను నమ్ముకొనుట కంటె యెహోవాను ఆశ్రయించుట మేలు" (కీర్తన 118:9) అని వాక్యము చెప్పుచున్నది. నీ కష్టములలో నీ అవసరతల కొరకు, ధన సహాయము కొరకు నీవు ఎవరి దగ్గరకు పరుగెత్తు చున్నావు ? "నరులను ఆశ్రయించి తన హృదయమును యెహోవా మీద నుండి తొలగించుకొనువాడు శాపగ్రస్తుడు" (యిర్మీయా 17:5).

నీ కష్టములలో, సమస్యలలో ప్రభువు దగ్గరకు వెళ్ళుట నేర్చుకొనుము! నీ అవసరతల కొరకు మోకరించి, విశ్వాసముతో ప్రార్థించుట ప్రారంభించు! 'ప్రభువా! నేనెవరి యొద్దకు వెళ్ళుదును? నీవే నాకు సహాయకర్తవు' అని ఆయన సన్నిధిలో గోజాడు! "కొండలతట్టు నా కన్ను లెత్తుచున్నాను నాకు సహాయము ఎక్కడ నుండి వచ్చును? యెహోవా వలననే నాకు సహాయము కలుగును" (కీర్తన 121:1,2)అని భక్తుడు అన్నాడు! అవును మనుష్యుల సహాయము వ్యర్థము!

మరి ఇట్టి సహాయకరమైన క్రీస్తును త్రోసివేయువారు తమ్మును తామే నిర్మూలము చేసుకొనుచున్నారు.అందుకే వాక్యము చెప్పుచున్నది- "ఇశ్రాయేలూ,నీ సహాయకర్తనగు నాకు నీవు విరోధివై, నిన్ను నీవే నిర్మూలము చేసుకొనుచున్నావు" (హోషేయ 13:9).

ప్రభువా, నీవే నిత్యజీవపు మాటలు గలవాడవు' అవును ప్రభువు మాటలలో జీవమున్నది! ఆయన గద్దించగానే సముద్రము పొంగుట అగెను, దయ్యములు పారిపోయెను, వ్యాధిగ్రస్థులు స్వస్థపడిరి. నాలుగు దినములుగా సమాధిలో ఉన్న లాజరు కూడా ఆయన మాటలు వినగానే సజీవుడై లేచెను. ఆయన మాట యిస్తే, అది జరిగి తీరును! ఆయన మాట తప్పడు! ఆయన మాట చేత సమస్తము సాధ్య పరచును!

"ఆయన తన వాక్కును పంపి, వారిని బాగుచేసెను. ఆయన వారు పడిన గుంటలలో నుండి వారిని విడిపించెను" (కీర్తన 107:20) నీ వ్యాధిని, నీ కష్టమును, నీ అవసరతను ఆయన ఒక్క మాటతో తీర్చగలడు! ప్రభువు దగ్గరకు వెళ్ళుట నేర్చుకొనుము! ఆయన మాటల యందు విశ్వాసముంచుము! ప్రభువు కృప మీకు తోడై యుండును గాక! ఆమేన్!

-యన్.జయపాల్

**మీరు త్రైమాస పత్రికకు రెన్యువల్ చేసుకొని పత్రిక కోసాగింపునకు సహాయపడండి**
RS:250/- 9100100888

తెలుసుకొందాం:

# ఈ చరిత్ర సత్యాలు

దేవుడు సాతాను ఆలోచనలను తలక్రిందులు చేయగలడు. ఆయన సాతానీయ కార్యములపై విజేత అని చరిత్ర నిరూపింపగలదు. దేవునికి వ్యతిరిక్తముగా నిలిచిన ప్రముఖులు నాశనమయ్యారు. వారి ఆలోచనలు తలక్రిందులయ్యాయి గాని వాక్యము, సంఘము సజీవముగానే నిలిచియున్నాయి.

**వోల్టేర్:** వోల్టేర్ ప్రఖ్యాత ఫ్రెంచి తత్త్వవేత్త! అతడు 1779 వ సంవత్సరములో మరణించాడు. అతడు తన మరణానికి ముందు ఒక 100 సంవత్సరాలలో క్రైస్తవ్యము పూర్తిగా ఈ భూమిపై నుండి తుడిచివేయబడుతుందని ప్రవచించాడు. అయితే అతడు మరణించిన తరువాత 50 సంవత్సరముల అనంతరం అతని ఇల్లు, సొత్తు బైబిలు సొసైటీ వారికి విక్రయించబడెను.



జర్మన్ బైబిల్ సొసైటీ వారు ఆ ఇంటినే కేంద్రముగా చేసుకొని, బైబిళ్ళను ఉత్పత్తి చేయడం ప్రారంభించారు. వోల్టేర్ వ్రాసిన గ్రంథాలు మాసిపోయాయి. గాని, దేవుని వాక్యము సజీవమై నేటికీ అనేకులకు మార్గదర్శకముగా ఉన్నది. "సర్వ శరీరులు గడ్డియై యున్నారు; వారి అందమంతయు అడవి పువ్వువలె ఉన్నది. గడ్డి ఎండిపోవును దాని పువ్వు వాడిపోవును మన దేవుని వాక్యము నిత్యము నిలుచును"(యెషయా 40:6-8).

**హిట్లర్ :** రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యావత్ ప్రపంచాన్ని గడగడలాడించిన హిట్లర్ గొప్ప నియంత! ఇతడు జాతి దురహంకారి! జర్మన్ దేశస్థులే స్వచ్ఛమైన జాతియని, వారే ప్రపంచ పాలకులు కావాలని కలలు కనేవాడు. నాజీ పార్టీని స్థాపించాడు. తన ఆలోచనలను విస్తృతపరచి, వారి మధ్య జాతి విద్వేషాగ్నిని రెచ్చగొట్టాడు. దాని ఫలితముగా జర్మన్ దేశానికి అధికారి అయ్యాడు.



తన నాజీ పార్టీ సిద్ధాంతాలను ప్రపంచమంతా ప్రకటించాలని సంకల్పించాడు. ఇతడు క్రైస్తవ విరోధి! క్రీస్తు సువార్త కంటె ఎక్కువగా తన నాజీ సిద్ధాంతాలను ప్రచారం చేసి, ప్రపంచాన్ని నాజీమయం చేయాలనుకొన్నాడు. ఉత్తర ఆఫ్రికా ఖండంలో నాజీ సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి ఒక పెద్ద భవంతిని కట్టి దానిలో రేడియో స్టేషన్ నెలకొల్పాడు.

హిట్లర్ మరణానంతరం ఆ రేడియో స్టేషన్ మూతపడింది. నాజీ పార్టీయే నేడు కానరాకుండా పోయింది. 'ట్రాన్స్ వరల్డ్ 'రేడియో' వారు ఆ రేడియో స్టేషనను కొని; అదే కేంద్రం నుండి క్రీస్తు శుభవార్తను ఐరోపా, రష్యా, ఆఫ్రికా దేశాలకు అందిస్తున్నారు. ఎంత అద్భుతం! క్రైస్తవ్యాన్ని రూపుమాపాలనుకొన్న నియంతలు, తత్త్వవేత్తలు, రాజులు మున్నగువారు నామరూపాలు లేకుండా పోయారు. అయితే దేవుని వాక్యము సజీవమై నిలిచి, అనేకుల బ్రతుకులను బాగుచేయుచున్నది. దేవునికి స్తోత్రం!

-యస్.జయపాల్



# క్రీస్తు ప్రభువు లో నెరవేర్పు

1 రూబేసును గురించి (ఆదికాండము 49:3) యేసుప్రభువు తండ్రియొక్క జ్యేష్ఠపుత్రుడు. ఆయనలో ఔన్నత్యాతిశయము, బలాతిశయము చూడగలము.

2 షిమ్యోను,లేవిలను గురించి (ఆదికాండము 49:5-7) క్రీస్తుయొక్క సిలువను సూచించుచున్నది. క్రూరత్వము ఆయనపై ఉపయోగింపబడినది.క్రీస్తు మన కొరకు శాపమాయెను (గలతీ 3:13).

3 లేవీయులు యాజకులైనట్లు మన ప్రభువైన యేసే గొప్ప ప్రధాన యాజకునిగా నున్నాడు (హెబ్రీ 4:14).

4 యూదాను గురించి (ఆదికాండము 49:8,12) ఇది మన ప్రభువును రాజుగా చూపించుచున్నది.

5 జెబూలూనును గురించి (ఆదికాండము 49:13) క్రీస్తు మనకు ఆశ్రయముగా నున్నాడు. నా దేవుడు నాకు ఆశ్రయ దుర్గము (కీర్తన ౯4-౨౨).

6 ఇశ్శాఖారును గురించి (ఆదికాండము 49:14) మన ప్రభువుయొక్క దీన సేవను గురించి చెప్పుచున్నది. ఆయన దాసుని స్వరూపమును ధరించుకొనెను (ఫిలిప్పీ 2:7) ఆయన పరిచారము చేయించుకొనుటకు గాక పరిచారము చేయుటకు వచ్చెను (మత్తయి 20:28).

7 దానును గురించి (ఆదికాండము 49:16-18)యేసు ప్రభువు ద్వారా దేవుడు మనుష్యుల రహస్యములను విమర్శించును (రోమా 2:16).

8 గాదును గురించి (ఆదికాండము 49:19) యేసుప్రభువు యొక్క పునరుత్థానమును చూపించుచున్నది. బలహీనమైనదిగా విత్తబడి, బలమై నదిగా లేపబడును (I కొరింథీ 15:43).

9 ఆషేరును గురించి (ఆదికాండము 49:20). జీవాహారమైన యేసుప్రభువును సూచించుచున్నది (యోహాను 6:35)

10 నఫ్తాలిని గురించి (ఆదికాండము 49:21) యేసు ప్రభువు ప్రవక్తగా సూచింపబడినాడు. నజరేతువాడగు ప్రవక్తయైన యేసు (మత్తయి 21:11)

11 యోసేపును గురించి (ఆదికాండము 49:22-26) ఈ ప్రవచనము యొక్క నెరవేర్పు యేసు ప్రభువులో ఆయన వెయ్యేండ్ల పరిపాలనలో నెరవేరును.

12 బెన్యామీనును గురించి (ఆదికాండము 49:27) ఆయన గొప్ప యుద్ధవీరుడు (యెషయా 63:1-3) చూడుము.

-ఎడిటర్

## డా.జయపాల్ గారి
# కల్వరి ప్రచురణలు

| | | |
|---|---|---|
| 01. | బైబిల్లోని 66 పుస్తకాలలోక్రీస్తు (NO STOCK) | 100.00 |
| 02. | బైబిల్లోని పదాలకు అర్థాలు (NO STOCK) | 100.00 |
| 03. | కల్వరి సిరులు | 100.00 |
| 04. | ఫలించుటకు సహకారి (NO STOCK) | 100.00 |
| 05. | మీకు తెలుసా (NO STOCK) | 100.00 |
| 06. | గొప్ప పలుకులు | 100.00 |
| 07. | జ్ఞానవంతురాలు - మూఢురాలు (NO STOCK) | 100.00 |
| 08. | కొనియాడబడిన స్త్రీలు (NO STOCK) | 100.00 |
| 09. | యవ్వనుడా నీ గమ్యమేది | 100.00 |
| 10. | రాజుల చరిత్ర | 100.00 |
| 11. | కరుణ కథలు | 100.00 |
| 12. | సువార్త కథలు | 100.00 |
| 13. | అగ్ని సందేశాలు | 100.00 |
| 14. | దేవుని వాక్య ధ్యానాలు | 100.00 |
| 15. | ప్రసంగ సాగరం | 100.00 |
| 16. | ఉజ్జీవ ప్రసంగాలు | 100.00 |
| 17. | ప్రసంగ జ్వాలలు | 100.00 |
| 18. | ప్రకటన సందేశాలు | 100.00 |
| 19. | కల్వరి యోధులు | 100.00 |
| 20. | సిలువ సాక్షులు | 80.00 |
| 21. | దేవుని జతపనివారము | 50.00 |
| 22. | హృదయ రహస్యాలు | 80.00 |
| 23. | ప్రభువా!నీ అడుగుజాడలలో | 50.00 |
| 24. | నామట్టుకైతే బ్రతుకుట క్రీస్తే | 100.00 |
| 25. | సిలువ మూర్తి శిస్యులు | 40.00 |
| 26. | ఆత్మఫలమేమనగా | 40.00 |
| 27. | క్రీస్తు ప్రేమ కథలు | 40.00 |
| 28. | ప్రభువా ప్రార్థన నేర్పుము | 45.00 |
| 29. | ప్రియుడా ప్రార్థించు | 45.00 |
| 30. | ఉపవాస ప్రార్థనా శక్తి రహస్యం | 45.00 |
| 31. | హృదయ పరిశోధన (NO STOCK) | 40.00 |
| 32. | ఏది నీ మార్గం | 40.00 |
| 33. | ప్రత్యక్షపు గుడారములో క్రీస్తు (NO STOCK) | 40.00 |
| 34. | యేసులో సురక్షత (NO STOCK) | 30.00 |
| 35. | నేను ఉన్నవాడను | 40.00 |
| 36. | గుంట నక్కలు పట్టుకొనుడి | 45.00 |
| 37. | సిలువ ప్రేమ | 40.00 |
| 38. | అంత్యదినాలలో | 40.00 |
| 39. | హృదయ పరీక్ష | 30.00 |
| 40. | నిజ క్రైస్తవులు | 40.00 |
| 41. | చిన్నవి నాలుగు కలవు | 40.00 |
| 42. | పండుగలు అప్పుడు ఇప్పుడు | 30.00 |
| 43. | సమస్యల్లో ఉన్నారా? | 40.00 |
| 44. | ప్రభువా నీ చిత్తములో సాగనిమ్ము (NO STOCK) | 30.00 |
| 45. | ప్రభువా ఆత్మల భారమిమ్ము | 30.00 |
| 46. | ప్రభువా పరిశోధించుము | 30.00 |
| 47. | ప్రభువా కనికరించుము | 30.00 |
| 48. | ప్రభువా నన్ను వాడుకొనుము | 30.00 |
| 49. | ప్రభువా విరిగిన హృదయమిమ్ము (NO STOCK) | 30.00 |
| 50. | విత్తువాని ఉపమానము | 30.00 |
| 51. | కృపగల ఉపదేశములు | 100.00 |

డా.జయపాల్ గారు రచించిన ఈ 51 పుస్తకములు కావాల్సిన వారు కనీస విరాళము రూ:3500/- పంపి, రిజిస్టర్డ్ పోస్ట్ లో పొందగలరు

**9100 100 888**



హెచ్చరిక:

# యేసు ప్రభువు రానై యున్నాడు

"ఇదిగో త్వరగా వచ్చుచున్నాను వాని వాని క్రియల చొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా యొద్ద ఉన్నది" (ప్రకటన 22:12).

"ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను" అన్న యేసుక్రీస్తు రాబోవుచున్నాడు. ఆయన మొదటి రాకడ ప్రవచించినట్లే ఆయన యుక్తకాలములో ఒకసారి ఈ లోకమునకు వచ్చెను. పాపము లేనివానిగా జీవించెను. అనేక అద్భుత, ఆశ్చర్య కార్యములను చేసెను. పాప ప్రాయశ్చిత్త బలిగా సిలువలో మరణించెను. మరణము ద్వారా మరణమును జయించి పునరుత్థానుడైన యేసు ప్రభువు ఆకాశములోనికి ఆరోహణమై దేవుని కుడిపార్శ్వమున కూర్చొని ఇప్పుడు మన కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు. ఇక ఆయన తన రాజ్యమునకు తీసికొని వెళ్ళుటకు త్వరలో రాబోవుచున్నాడు.

ఆయనే అందరిని సృష్టించినవాడు. అందరి కొరకు ప్రాణం పెట్టినవాడు. అందరికి పరలోకం సిద్ధపరచినవాడు. అయితే రక్షణ, పాపక్షమాపణ అడిగి పొందిన వారికే గాని, అందరికి కాదు. యేసుక్రీస్తు నా పాపముల కొరకై సిలువలో బలియైనాడని నమ్మి పశ్చాత్తాపపడి, పాపము లొప్పుకొని క్షమాపణ పొందినవారికే దేవుని రాజ్యం. యేసుక్రీస్తు ప్రభువని, ఆయన నామం ద్వారా పాపక్షమాపణ ఉన్నదని సకల జనులకు ప్రకటించబడు వరకు ఆయన రాకడ ఆలస్యమగుచున్నది. అయితే ఆయన సువార్తను నమ్మినవారికే రక్షణ, నమ్మనివారికి శిక్ష.

ఈ లోకములో కుల మత జాతులు అనేకములున్నను; వివిధ దేశములకు, సాంప్రదాయములకు చెందిన మనుష్యులున్నను; వీరందరు దేవుని దృష్టిలో రెండే గుంపులుగా ఉన్నారు.క్రీస్తును ఎరిగిన గుంపు, క్రీస్తును ఎరుగని గుంపు; వెలుగు సంబంధులు, చీకటి సంబంధులు; పాపములను క్రీస్తు రక్తములో కడుగుకొని పవిత్రులైనవారు, పాపములలో పరవశిస్తూ అంతకంతకూ పాడైపోయేవారు.

పరలోకము చేరుటకు ఒకే మార్గము. అదే ప్రభువైన యేసుక్రీస్తు. ఆయన మేఘారూఢుడై రానైయున్నాడు. ప్రతి నేత్రము ఆయనను చూచును. ఆయనను పొడిచిన వారును చూచెదరు. భూజనులందరు ఆయనను చూచి రొమ్ముకొట్టు కొందురు అని (ప్రకటన 1:7) లో వ్రాయబడియున్నది. అవును, యేసుక్రీస్తుని నమ్మనివారు, పాపము లొప్పుకొని విడిచిపెట్టనివారు, లోకమే శాశ్వతమను కొన్నవారు రొమ్ము కొట్టుకొని ఏడ్చెదరు.(యెషయా 2:19-21)

అయితే యేసుక్రీస్తునందు విశ్వాసముంచి, తమ పాపములను ఒప్పుకొని విడిచినవారు ఒక రెప్పపాటున కడబూర మ్రోగగానే క్షయమైన తమ శరీరము అక్షయతను ధరించుకొని ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘాల మీద కొనిపోబడుదురు. (I కొరింథీ 15:51-52; I థెస్స4:16-18; I యోహాను 3:2 చదవండి) మారనాథ ! ప్రభువా రమ్ము!

–డా. జయపాల్

ప్రార్థించండి! దీవించబడండి!

# చెన్నై-ఐశ్వర్య మహల్ లో

## Ayswariya Mahal

**గుడ్ ఫ్రైడే ఆరాధన** (GOOD FRIDAY)
18-05-2025 (ఉదయం 9గం||లకు)

**ఈస్టర్ ఆరాధన** (EASTER)
20-05-2025 (ఉదయం 10గం||లకు)

చిరునామా: ఐశ్వర్య మహల్, నెం. 151, జవహర్లాల్ నెహ్రూ రోడ్, M.M.D.A. బస్టాప్ దగ్గర, అరుంబాక్కం మెట్రో స్టేషన్, చెన్నై -600106.

Jawaharlal Nehru Road ,151, Near Mmda Bus Stop ,Arumbakkam Metro Arumbakkam, Chennai - 600106

పూర్తి అడ్రస్ కొరకు ఈ QRCODE ను స్కాన్ చెయ్యండి...

పూర్తి చిరునామా కొరకు స్కాన్ చేయగలరు.

మరిన్ని వివరములకు 8939393939

# కల్వరి చర్చ్ - చెన్నై

## ఆదివారపు ఆరాధనలకు ఆహ్వానము

* ప్రతి ఆదివారం మొదటి ఆరాధన: 9AM -12 PM,రెండొవ ఆరాధన: 1PM -3 PM
* దైవజనుని వ్యక్తిగతముగా కలుసుకొని ప్రార్థింపకోరువారు ముందుగానే మీ పేరు,ఊరు తెలియపరచి రండి!

వివరములకు 8939393939 (10 AM - 10 PM)

పూర్తి అడ్రస్ తెలుసుకొనుటకు ఈ QRCODE ను స్కాన్ చెయ్యండి

పూర్తి చిరునామా కొరకు స్కాన్ చేయగలరు.

CMBT
BUS NO'S : M70, 570,570S



BABY NAGAR (VELACHERY)

మరిన్ని వివరములకు
044-22434787 8939393939
Visit Website: WWW.JAYAPAUL.ORG

Address: CALVARY CHURCH CHENNAI
29, New Colony Road,Behind T.C.S Company, Velachery, Chennai-600042



మీకు తెలుసా?

# హతసాక్షులు

| | |
|---|---|
| పేతురు | రోమాలో తలక్రిందులుగా సిలువ వేయబడెను. |
| అంద్రెయ | ఎక్స్ ఆకారములో ఉన్న సిలువకు కొట్టిరి. సిలువపై మరణించు వరకు ప్రసంగించెను. |
| యాకోబు | యెరూషలేములో శిరచ్ఛేదనము చేయబడెను. |
| యోహాను | మరుగుచున్న నూనెలో విసరివేయబడినప్పటికిని,దేవుని అద్భుతము వలన మరణించలేదు. చివరకు పత్మాసు లోయలో పడవేయబడి, ప్రకటన గ్రంథమును వ్రాసెను. |
| ఫిలిప్పు | పశ్చిమ ఆసియాలో బలముగా రాళ్లు రువ్వి, చంపిరి. |
| బర్తొలొమయి | బ్రతికియుండగానే పదునుపెట్టిన కత్తులతో చర్మము ఊడదీయబడి చంపబడెను. |
| తోమా | చెన్నై (మద్రాసు)లో తరుమబడి, శూలములతో పొడువబడి చంప బడేను. |
| మత్తయి | ఇతియోపియా అను పట్టణములో కత్తి ద్వారా చంపబడి, హతసాక్షి ఆయెను. |
| చిన్నయాకోబు | ఎత్తైన ఆలయ అంచు నుండి క్రిందికి విసరబడి, కుమ్మరివాని కఱ్ఱతో మరణమగునంత వరకు కొట్టబడెను. |
| మంచి యూదా | వాడియైన బాణములను వేసి, చంపిరి. |
| సీమోను | పెడరెక్కలు విరువబడి, సిలువ వేయబడి చంపబడెను. |
| మత్తీయ | రాళ్ళతో కొట్టబడి, శిరచ్ఛేదనము చేయబడి చంపబడెను. |
| పౌలు | అనేక చిత్రహింసలు చేయబడిన తరువాత, రోమాలో నీరో చక్రవర్తి చేత శిరచ్ఛేదనము చేయబడెను. |
| బర్నబా | సల్నిక అనబడే స్థలములో రాళ్ళతో కొట్టబడి, చంపబడెను. |
| మార్కు | అలెగ్జాండ్రియా వీధులలో క్రూరం గా యీడ్వబడి, చంపబడెను. |
| లూకా | గ్రీస్లో ఒలీవ చెట్టుకు వ్రేలాడదీయబడి, చంపబడెను. |

"ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని, ప్రతి దినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను.తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దానిని పోగొట్టుకొనును, నా నిమిత్తమై తన ప్రాణమును పోగొట్టు కొనువాడు దానిని రక్షించుకొనును" (లూకా 9:23,24), అయితే ప్రభువుకొరకు హతసాక్షిగా మారుటకు నీవు సిద్ధమా?

-డా.జయపాల్

# కల్వరి దర్శనం

## టీవీ కార్యక్రమములు మీరు వీక్షిస్తున్నారా?

ప్రతి రోజూ ఉదయం 6.30 నిమిషములకు మా మూవీస్ లోను, రాత్రి 7:00 గంటలకు శుభవార్త లోను 8:00 గంటలకు ఆరాధన లోను తెలుగు లో ప్రసారమగుచున్న కార్యక్రమాలు కొనసాగునట్లు ఈ పరిచర్యలు ద్వారా మేలు పొందుచున్న మీరు ప్రార్థించండి.

మీ విరాళములు పంపుట ద్వారా ఈ పరిచర్యలో పాలిభాగస్తులవ్వండి. టీ వీ తో పాటుగా ప్రతిరోజు హిందీలోను తమిళం లోనూ,మళయాలంలోనూ, మరియు బెంగళీ, ఒరియా భాషల్లో కూడా కార్యక్రమాలు ప్రసారమగుచున్నవి.

రూ.1000 రూపాయలు లేక రూ.10,000 రూపాయలు లేక ప్రభువు మిమ్మును ప్రేరేపించిన కొలది మీ విరాళములను కానుకలను పంపి దైవాశీస్సులు పొందండి.

మీరు ఎప్పుడు పంపారో , ఎంత పంపారో, ఎలా పంపారో అన్న విషయములను ఫోన్ ద్వారా లేక వాట్సాప్ ద్వారా మాకు తెలియచేయండి. అప్పుడు మీకు జవాబు ఇవ్వడానికి సహకరించిన వారు అవుతారు .

మీ విరాళములను పంపుటకు ఈ QR CODE ను స్కాన్ చెయ్యండి

G Pay पे 95 0000 1111

మా చిరునామా:
CALVARY CHURCH CHENNAI
29,NEW COLONY ROAD
VELACHERY,CHENNAI-600042

ఇక మీదట గమనించండి!

**Bank Details**

**ICICI Bank**

NAME JAYAPAUL FOUNDATIONS
A/C NO 021205006901
IFSC CODE ICIC0000212
BRANCH SANTHOME,CHN

**Union Bank of India**

LOREM IP

NAME JAYAPAUL FOUNDATIONS
A/C NO 207211100000229
IFSC CODE UBIN0820725
BRANCH KODAMBAKAM,CHN-24

**केनरा बैंक Canara Bank**
सिंडिकेट Syndicate

NAME JAYAPAUL FOUNDATIONS
A/C NO 1609101201739
IFSC CODE CNRB0001609
BRANCH Padmanabha Nagar Chennai- 20

వివరములు కొరకు
8939393939 (10 AM -10 PM)
044-22434787 9500001111
njayapaul@gmail.com
JAYAPAUL.ORG



# "DR JAYAPAUL"

## సోషల్ మీడియా పేజెస్ SUBSCRIBE చేసుకున్నారా?

SUBSCRIBE NOW
DR JAYAPAUL SOCIAL MEDIA PAGES
YOUTUBE CHANNELS
WHATSAPP CHANNEL
FACEBOOK
INSTAGRAM
X(TWITTER)
SPOTIFY

LIKE & SHARE
Subscribe

### YouTube

EP:1737 అనుదిన ధ్యానం — ప్రతి రోజు ఉదయం 7:00
EP: 377 अनुदिन ध्यान — ప్రతి రోజు ఉదయం 6:30
EP: 1703 హెచ్చరిక — ప్రతి రోజు మధ్యాహ్నం 3:00
EP: 647 அனுதின தியானம் — ప్రతి రోజు ఉదయం 7:00
EP:1839 కల్వరి ప్రతిధ్వని — ప్రతి రోజు రాత్రి 9:00
EP: 555 ಅನುದಿನದ ಧ್ಯಾನ — ప్రతి రోజు ఉదయం 7:00
EP: 2365 మన్నా మనకు — ప్రతి రోజు మధ్య రాత్రి 12:00
EP: 200 സ്വർഗ്ഗീയ മന്ന — ప్రతి రోజు ఉదయం 6:00

### FACEBOOK

నేటి వాగ్దానం — ప్రతి రోజు ఉదయం 5:00
మీకొక మాట — ప్రతి రోజు మధ్యాహ్నం 12:00
అనుదిన మన్నా — ప్రతి రోజు ఉదయం 6:00
దిద్దుబాటు — ప్రతి రోజు సాయంత్రం 6:30

DR JAYAPAUL
మొబైల్ యాప్
ఇప్పుడే ప్లే స్టోర్ యాప్ నుండి డౌన్లోడ్ చేసుకోండి
Google play
వివరములకు: 8939393939

YOUTUBE.COM @JAYAPAUL FACEBOOK.COM @JAYAPAUL INSTAGRAM.COM @JAYAPAUL TWITTER.COM @JAYAPAUL

TO SUPPORT SOCIAL MEDIA MINISTRY G Pay पे 95 0000 1111

For More Info : www.jayapaul.org

# కల్వరి దర్శనం

టీవీ కార్యక్రమాలు

**వీక్షించండి..! ప్రార్ధించండి..!**



**మా మూవీస్**
Everyday @ 6:30 AM

**శుభవార్త**
Everyday @ 7:00 PM

**ఆరాధన**
Everyday @ 08:00PM

**शुभ सन्देश**
Mon - Sat @ 07:30PM

**ഹാർവെസ്റ്റ്**
Mon @ 03:00PM

**நம்பிக்கை**
Mon - Fri @ 07:00PM

**தமிழன்**
Sat @7:30 pm - Sun @6pm

**జాయ్**
Thu - Sun @ 09:00PM

**জি বাংলা**
Friday @ 6:30 AM

**ଆଲାନ୍କର**
Sat @ 06:30AM

ఇతర భాషల వారికి సువార్త అందించుటకు మీ సహాయ సహకారములు అందించుటకు
QR కోడ్ స్కాన్ చేయుట ద్వారా మీ కానుకలు పంపవచ్చును

Google Pay PhonePe

**95 0000 1111**

**Watch - Share - Support & Pray**

For More Info : www.jayapaul.org 89 39 39 39 39